నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

ఆదివారం 29 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 29, 2023 | KHAMMAM | పేజీలు : 12 PAGES




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పక్కన ఎంపీలు నామా, వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ, జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

# తుమ్మల కంటే ఊసరవెల్లి నయం

మధ్య పేజీల్లో..

- అవసరానికి తగ్గట్టు పార్టీలు మారడం ఆయనకు అలవాటు
- ప్రజలకు మంచిచేసే ఆలోచన తుమ్మలకు ఎప్పుడూ లేదు..
- విలేకర్ల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- సీఎం కేసీఆర్‌పై, నాపై తుమ్మల వ్యాఖ్యలు బాధాకరం: ఎంపీ నామా
- ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు సాధిస్తాం..: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు
- ఒక్క కాంట్రాక్ట్ తీసుకున్నట్లు నిరూపించినా ఎన్నికల్లో తప్పుకుంటా: ఎమ్మెల్యే కందాళ

'మాజీ తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాల్లో చూపించే రంగులు అన్నీ ఇన్నీ కావు.. ఆయనకంటే ఊసరవెల్లే నయం.. సీఎం కేసీఆర్ దయతలిచి తుమ్మలకు మంత్రి పదవి ఇచ్చారు.. లేకపోతే పదేళ్ల క్రితమే తుమ్మల రాజకీయ జీవితం ముగిసిపోయేది. తుమ్మల నాలుకకు నరం లేదు. ఆయన నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు. పదవులు అవసరం లేదని ఆయన అనేకసార్లు ప్రకటించారు. కానీ ఇప్పుడు అవే పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోదావరి జలాలను ఖమ్మం తీసుకవస్తానంటున్న తుమ్మల గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో మేజర్, మైనర్ ఇరిగేషన్ మంత్రిగా ఉండి జలాలను ఎందుకు తీసుకురాలేదు. ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల బీఆర్ఎస్‌కు చేసిన మేలు గుండు సున్నా అని సాక్షాత్తూ కేసీఆరే ప్రకటించారు. అది అక్షర సత్యం. తెలంగాణ ఉద్యమంలోనూ తుమ్మల పాత్ర లేదు. పైగా ఓ పార్టీలో కొనసాగుతూ ఉద్యమకారులను జైల్లో పెట్టించారు. ఎంతోమంది రాజకీయ నాయకులను తొక్కి తుమ్మలపైకి వచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఓడించి ప్రజలే ఆయన్ను దగ్గరుండి ఇంట్లో కూర్చోబెడతారు..' అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

– ఖమ్మం, అక్టోబర్ 28 (నమస్తేతెలంగాణ ప్రతినిధి)

- పార్టీ రెండో జాబితాలో ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురికి సీట్లు
- పాలేరు నుంచి పొంగులేటికి.. ఖమ్మం నుంచి తుమ్మలకు.. పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లుకు అధిష్ఠానం కటాక్షం
- మూడు చోట్లా భగ్గుమన్న ఆశావహులు
- శాపనార్థాలు.. ఏడ్పులు.. పెడబొబ్బల్లో వారంతా బిజీ బిజీ
- బుజ్జగింపుల పర్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు
- ఒకవైపు బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకుపోతుంటే సీట్ల గొడవలో 'హస్తం'



# కాంగ్రెస్‌కు అసమ్మతి సెగ

మధ్య పేజీలో..

'మూడు ఏడుపులు.. ఆరు పెడబొబ్బలు.. తొమ్మిది శాపనార్థాలు' అన్నట్లుంది ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి. టికెట్ కేటాయింపు ప్రక్రియ పార్టీకి తలకు మించిన భారంలా పరిణమించింది. ఈ నెల 15న ప్రకటించిన జాబితాలో మధిర, భద్రాచలం సిట్టింగ్ ఎమ్మెల్యేలు భట్టి విక్రమార్క, పొదెం వీరయ్య సీట్లు కన్ఫర్మ్ అయ్యాయి. అప్పుడు కూడా ఆశావహులు రచ్చకెక్కి పార్టీ అధిష్ఠానంపై దుమ్మెత్తిపోశారు. తాజాగా శుక్రవారం పార్టీ ప్రకటించిన రెండో జాబితాపైనా ఆశావహుల రుసరుసలు.. కస్సుబుస్సులు మొదలయ్యాయి.. 'నేను సీనియర్‌ని.. నేను పార్టీకి సేవకుడిని.. టికెట్ అడిగే హక్కు ఒక్క నాకు మాత్రమే ఉంది..' అంటూ ఒక్కో నాయకుడు ఒక్కో నిరసన గళం వినిపిస్తున్నాడు. ఏడుపుల పర్వం.. శాపనార్థాల పర్వానికి తెరతీశారు. ఒకవైపు బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటి వరకు సీట్ల సంగతి తేల్చలేకపోవడం గమనార్హం. ప్రస్తుతం టికెట్ పొందిన అభ్యర్థులు బుజ్జగింపుల పనిలో ఉన్నారు. బుజ్జగింపులు పూర్తయి ఇక ప్రచారంలోకి వచ్చేదెన్నడో. మరో వైపు జరుగుతున్న పరిణామాలను చూసి సొంత పార్టీ నాయకులే తలలు పట్టుకోవడం కొసమెరుపు.

- ఖమ్మం, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## కారు గుర్తుకు ఓటు.. అభివృద్ధికి మలుపు

- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ప్రజాసంక్షేమం
- ఎన్నికల్లో గెలిపించండి.. కంటికి రెప్పలా కాపాడుకుంటా
- పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

వివరాలు 08లో..



ఎన్నికల ప్రచారంలో లింగాల కమల్‌రాజు

## బీఆర్ఎస్ బలం.. బలగం కార్యకర్తలే

- ఇంటింటికీ సంక్షేమ పథకాలు వెళ్లాలి..
- ఎన్నికల్లో మదన్‌లాల్‌ను గెలిపించుకోవాలి
- పార్టీ లోక్‌సభా పక్షనేత, ఎంపీ నామా నాగేశ్వరరావు
- కలిసి కట్టుగా పనిచేద్దాం: పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్
- వైరా పట్టణంలో బూత్‌కమిటీ సభ్యుల సమావేశం

8వ పేజీలో



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, పక్కన బానోత్ మదన్‌లాల్